## విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో ప్రజా ఆదరణ
పొందుతున్న ప్రజా ముద్ర న్యూస్ ఛానల్
మరియు పత్రిక నందు పనిచేయుటకు అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు మరియు మండలాలు వారీగా రిపోర్టర్స్
(విలేకర్లు) కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి

95738 00809



# ప్రజా ముద్ర

తెలుగు డిజిటల్ దినపత్రిక

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం!

PRAJA MUDRA NEWS

Follow /

సంపుటి: 01 సంచిక: 318 సంపాదకులు కె. నరేష్ కుమార్ 11 సోమవారం మే 2026 పేజీలు: 8 వెల: రూ. 3/-

Published from , Nizamabad, Hyderabad, Rangareddy, Warangal, Medak, Mahabub Nagar, Mahabubabad, Khammam, Karimnagar, Nalgonda, Adilabad


# పైసా.. పైసా.. ప్రజా సేవకే

## అవినీతి రహిత పాలనకు సీఎం విజయ్ సరికొత్త అడుగులు

**అక్షర రూపంలో అప్పుల చిట్టా**
**10 లక్షల కోట్ల రుణ భారానికి**
**త్వరలో 'శ్వేతపత్రం' సమాధానం**
**గత పాలకుల వైఫల్యాల వెల్లడి**
**ఆర్థిక క్రమశిక్షణే ధ్యేయంగా**
**రాబోయే ఐదేళ్ల ప్రణాళిక**

తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. దశాబ్దాలుగా సాగుతున్న డీఎంకే, అన్నాడీఎంకేల ద్వైపాక్షిక రాజకీయాలకు చెక్ పెడుతూ, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జనసందోహం మధ్య జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ వేదికపై నుంచి విజయ్ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు.



2

## ప్రసంగం వేరు..
# పరిపాలన వేరు

**ముఖ్యమంత్రి విజయ్‌కు**
**స్టాలిన్ 'అనుభవ' పాఠాలు**
**సాకులు వెతకడం**
**మానేయండి**
**పాలకుడికి ఉండాల్సింది**
**పట్టుదల.. విమర్శలు కాదు!**



2

## తెలంగాణ వికసిస్తేనే...
# దేశ వికాసం..

### అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టమైన హామీ"



**నిధుల సవాల్ ...సీఎం రేవంత్‌పై**
**మోదీ చమత్కారం**
**గుజరాత్‌తో సమానంగా**
**ఇచ్చేందుకు సిద్ధం..**
**సీఎం గారూ వింటున్నారా?**
**అంటూ పదునైన ఛలోక్తులు**
**రూ.9,300 కోట్ల అభివృద్ధి**
**ఫలాల పంపిణీ.. హైవేలు**
**రైల్వేలు, పారిశ్రామిక హబ్‌లకు**
**భారీ శంకుస్థాపనలు**
**గ్లోబల్ హబ్‌గా సైబరాబాద్**
**దేశానికే శక్తి కేంద్రంగా తెలంగాణ ఐటీ రంగం..**
**ఉపాధి కల్పనలో సైబరాబాద్ అగ్రగామి**

**హైదరాబాద్: మే 10:** "రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. తెలంగాణ వికసిస్తేనే దేశం వికసిస్తుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ఆయన, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ వేదికగా రూ.9,300 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి పనులను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.

**ముఖ్యమంత్రిపై చమత్కార బాణాలు:**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "గుజరాత్‌కే ఎక్కువ నిధులు ఇస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. కానీ కేంద్రం పదేళ్లలో గుజరాత్‌కు ఎంత ఇచ్చిందో చెప్పాలని నేనే ఆయన్ని ప్రశ్నిస్తున్నా" అంటూ చమత్కరించారు. తెలంగాణ అభివృద్ధికి గుజరాత్‌తో సమానంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

**సైబరాబాద్ సామర్థ్యం - వరంగల్ టెక్స్‌టైల్ వైభవం**

సైబరాబాద్ ప్రాంతం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. "సైబరాబాద్ సామర్థ్యం కేవలం రాష్ట్రానికే పరిమితం కాదు, ఇది ప్రపంచవ్యాప్తమైనది. సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఈవీ రంగాల్లో తెలంగాణ దేశానికే ఉత్పత్తి తయారీ కేంద్రంగా మారింది" అని ప్రశంసించారు. అలాగే, వరంగల్‌లో ప్రారంభించిన పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**రైల్వే మరియు మౌలిక వసతుల పండుగ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో

మిగతా 2లో



## రాజకీయాలు ముగిశాయి..
# ఇక అభివృద్ధి ఉత్సవమే

**వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగస్వామి**
**ప్రధాని సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన**
**వికసిత్ భారత్ – వికసిత్ తెలంగాణ**
**2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో తెలంగాణ వాటా 3 ట్రిలియన్ డాలర్లు**
**మోది ఆశీస్సులతోనే వేగవంతమైన అభివృద్ధి**
**కేంద్రంతో కలిసి నడిచేందుకు సిద్ధం..**
**పెండింగ్ ప్రాజెక్టులపై ప్రధాని ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి**
**దేశానికి 10 శాతం జీడీపీ ఇస్తాం**
**జనాభాలో 3 శాతమే ఉన్నా.. దేశ సంపదలో సింహభాగం మాదే**
**హైదరాబాద్‌తో సహా ఆరు మహానగరాలకు కేంద్రం తోడ్పాటు అవసరం**
**ఇప్పుడు రాజకీయాలు మాట్లాడే సమయం కాదు.. కేవలం అభివృద్ధి గురించే చర్చిద్దాం"**
**భారీ ప్రాజెక్టులకు కేంద్ర సాయం కోరిన సీఎం**
**మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, ఫ్యూచర్ సిటీ మరియు 12 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవేకు సహకరించాలని విన్నపం**

2

## యాక్షన్ ప్లాన్!



2

**గులాబీ దళపతి**
**దిశానిర్దేశం**
**రేపు కేసీఆర్ అధ్యక్షతన**
**బీఆర్ఎస్ కీలక భేటీ..**
**తెలంగాణ భవన్‌లో**
**రాజకీయ చదరంగం**
**వర్కింగ్ ప్రెసిడెంట్**
**కేటీఆర్, ముఖ్య నేతలతో**
**కేసీఆర్ సుదీర్ఘ చర్చలు**
**పార్టీ బలోపేతమే లక్ష్యం.**
**ప్రభుత్వ వైఫల్యాలపై**
**సమరశంఖం**
**ప్రజా సమస్యలపై పోరాట**
**కార్యాచరణ.. నేతలకు**
**బాధ్యతలు అప్పగించనున్న**
**అధినేత**



2

# ఇంటర్ విద్య విలీనంపై సర్కార్ వెనక్కి

తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలన్న ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి వెనక్కి తగ్గింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాత పద్ధతిలోనే అడ్మిషన్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**పాత పద్ధతిలోనే**
**అడ్మిషన్లు..**
**విద్యార్థులు, అధ్యాపకులకు**
**ఊరట!'**
**యథావిధిగా ఇంటర్**
**ప్రవేశాలు**
**కొత్త విద్యా సంవత్సరంలో**
**ఎలాంటి మార్పులు లేవు**
**సీఎం రేవంత్ రెడ్డి కీలక**
**ఆదేశాలు**
**సాంకేతిక సమస్యలే ప్రధాన**
**అడ్డంకి**

## ఆనంద నిలయంలో
# ఆధ్యాత్మిక ప్రార్థనలు

**శ్రీవారిని దర్శించుకుని**
**మొక్కులు చెల్లించుకున్న**
**సీఈసీ జ్ఞానేష్ కుమార్**
**మూలవిరాట్టుకు ప్రత్యేక**
**పూజలు**
**వకుళమాత చెంత సీఈసీ**



2

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆదివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

## ఆత్మీయ ఆతిథ్యం...
# అపురూప కలయిక

**జూబ్లీహిల్స్‌లో ప్రధాని**
**చంద్రబాబుతో ఏకాంత**
**చర్చలు**
**గంటకు పైగా**
**మంతనాలు**
**చంద్రబాబు నివాసంలో**
**అభివృద్ధి,**
**రాజకీయాలపై చర్చ**
**ప్రధానికి లోకేశ్**
**ఘన స్వాగతం**
**రాజకీయాలకు**
**అతీతంగా ఆత్మీయత**
**పవన్ ఆరోగ్య పరిస్థితిపై**
**ప్రధాని ఆరా**



**హైదరాబాద్ మే 10:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన అభివృద్ధి మరియు ఆత్మీయ కలయికల వేదికగా సాగింది. హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని, అనంతరం నగరం నడిబొడ్డున ఉన్న మిత్రపక్షాల నేతల నివాసాలకు వెళ్లి వారిని పలకరించారు. ముఖ్యంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో మోదీ భేటీ కావడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

**వైద్య రంగంలో నవ ఆవిష్కరణ: సింధు ఆసుపత్రి**

తొలుత గచ్చిబౌలి చేరుకున్న ప్రధాని మోదీ, అక్కడ

మిగతా 2లో

## ప్రకటనలు వేరు...పరిపాలన వేరు...

చెన్నై:తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తొలిరోజే రాజకీయ వేడి రాజుకుంది. గత ప్రభుత్వంపై విజయ్ చేసిన విమర్శలకు డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ అత్యంత ఘాటుగా స్పందించారు. మోసపూరిత ప్రకటనలతో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని, సాకులు వెతకడం మానేసి పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

**అప్పుల ఆరోపణలు అవాస్తవం:**గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందన్న విజయ్ వ్యాఖ్యలను స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. “రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇప్పటికే ఫిబ్రవరి బడ్జెట్‌లో స్పష్టమైన వివరణ ఇచ్చాం. ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం ప్రజలను మోసం చేయడమే. పాలన అనేది పాలకుల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది కానీ, గత ప్రభుత్వాన్ని విమర్శించడం వల్ల ఏమీ రాదు” అని స్టాలిన్ చురకలు అంటించారు.

**సంక్షోభాలను ఎదుర్కొని నిలబడ్డాం:**తమ హయాంలో కొవిడ్ మహమ్మారి, భారీ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు, కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందకపోయినా సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగించామని స్టాలిన్ గుర్తు చేశారు. “ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన మీరు కూడా ఆ పట్టుదలను ప్రదర్శించాలి” అని పేర్కొన్నారు.

**ప్రచారానికి, పాలనకు తేడా ఉంది:**ఎన్నికల ప్రచారంలో విజయ్ చేసిన ‘ఆచరణ సాధ్యమైన హామీల’ వ్యాఖ్యలను స్టాలిన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. “ప్రచారం చేయడం ఎంత సులభమో, పాలన చేయడం అంత కష్టం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు ఏమిటో మీకు త్వరలోనే అర్థమవుతాయి” అని వ్యాఖ్యానించారు. మహిళా భద్రత, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాల్లో విజయ్ ప్రభుత్వం తీసుకునే సానుకూల చర్యలను స్వాగతిస్తామని చెప్తూనే, విమర్శల విషయంలో మాత్రం వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

## ఆనంద నిలయంలో ఆధ్యాత్మిక ప్రార్థనలు

**తిరుమల మే 10:** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆదివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

**ఆధ్యాత్మిక పర్యటన విశేషాలు:**
దర్శనానంతరం ఆలయం లోపల ఉన్న మూలవిరాట్టుకు సీఈసీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తర్వాత, వకుళమాత, ఆనంద నిలయ విమాన వేంకటేశ్వరుడు, భాష్యకార్ల సన్నిధి మరియు యోగ నరసింహ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**వేదాశీర్వచనం మరియు ప్రసాద వితరణ:**
దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో వేద పండితులు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆయనకు శ్రీవారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి లోకనాథం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికసిస్తేనే...దేశ వికాసం

రైల్వే బడ్జెట్ వెయ్యి కోట్లు కూడా దాటేది కాదని, కానీ నేడు ఒక్క తెలంగాణకే రూ.5,500 కోట్లు కేటాయించామని ప్రధాని గుర్తుచేశారు. “హైవేలపై లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం.. రేవంత్ రెడ్డి గారూ ఇది వింటున్నారా? తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తి భరోసా ఇస్తుంది” అని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**ప్రధానంగా ప్రారంభించిన ప్రాజెక్టులు:**
హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా గుడెబల్లూర్-మహబూబ్‌నగర్ 4 లేన్ల రహదారి (రూ.3,180 కోట్లు).
పరిశ్రమలు:జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధి (రూ.2,360 కోట్లు).
రైల్వే: కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులు, కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్ లైన్.
**ఇంధనం:**మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్ ఫీల్డ్ గ్రాస్ టెర్మినల్.
చివరగా, “రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే అత్యంత శక్తివంతమైనది” అని పేర్కొంటూ, కాంగ్రెస్ వైఖరిపై విమర్శలు గుప్పించారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయంలో ప్రధానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు మరియు కేంద్ర మంత్రులు ఘనస్వాగతం పలికారు.

## ఆత్మీయ ఆతిథ్యం.. అపురూప కలయిక

అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన లిʻసింధు హాస్పిటల్’లిను ప్రారంభించారు.ఆసుపత్రిలోని రోబోటిక్ శస్త్రచికిత్స విభాగాలను ప్రధాని నిశితంగా పరిశీలించి, వైద్య బృందాన్ని అభినందించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఆలయంలో మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.“హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సింధు ఆసుపత్రి కృషి అభినందనీయం. అత్యాధునిక సాంకేతికతను సామాన్యులకు చేరువ చేయడం గర్వకారణం” అని మోదీ ట్వీట్ చేశారు.

**పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా**
ఆసుపత్రి ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని నేరుగా జూబ్లీహిల్స్‌లోని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లారు.
ఆత్మీయ పరామర్శ: ఇటీవల సైనస్ సమస్యతో శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్‌ను మోదీ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని స్వయంగా తన ఇంటికి రావడంతో పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

**చంద్రబాబు నివాసంలో ఆత్మీయ ఆతిథ్యం** అక్కడి నుంచి ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. ప్రధానికి చంద్రబాబుతో పాటు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబు - మోదీల మధ్య సమావేశం సుమారు గంటకు పైగా ఏకాంతంగా కొనసాగింది. ఉభయ రాష్ట్రాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సహకారం మరియు ప్రస్తుత రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీ అత్యంత సానుకూల వాతావరణంలో సాగింది.

**హెచ్‌ఐసీసీలో అభివృద్ధి పనుల జాతర**అంతకుముందు హెచ్‌ఐసీసీ వేదికగా ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణ పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

## ద్రవిడ కోటలో కొత్త జెండా

**చెన్నై, మే 10**: తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. దశాబ్దాలుగా సాగుతున్న డీఎంకే, అన్నాడీఎంకేల ద్వైపాక్షిక రాజకీయాలకు చెక్ పెడుతూ, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జనసందోహం మధ్య జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ వేదికపై నుంచి విజయ్ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు.

**గత పాలనపై ఘాటు విమర్శలు:**
ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ గత డీఎంకే ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. “గత పాలకులు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారం మోపారు. 2021-2026 మధ్య రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ప్రజలకు తెలియజేయడానికి త్వరలోనే ‘శ్వేతపత్రం’ విడుదల చేస్తాం” అని స్పష్టం చేశారు. పారదర్శకతే తన ప్రభుత్వ మూలసూత్రమని, తాను చేసే ప్రతి పని బహిరంగంగానే ఉంటుందని ప్రకటించారు.

**ఆకలి తెలుసు.. అందుకే మీ సేవకుడిని:**
“నేనేమీ రాజకుటుంబం నుంచి రాలేదు.. ఆకలి బాధలు నాకు బాగా తెలుసు. అందుకే సామాన్యుల కష్టాలు తీర్చేందుకు ప్రాధాన్యత ఇస్తాను” అని విజయ్ ఉద్వేగంగా ప్రసంగించారు. విద్య, తాగునీరు, రహదారులు మరియు నిత్యావసర సేవలపై తన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళల భద్రతకు, మాదకద్రవ్యాల (ఐతీబస్త్రం) నిర్మూలనకు పెద్దపీట వేస్తానని చెప్పారు.

**కేంద్ర ఉత్తర్వుల అమలు - సాంప్రదాయానికి ప్రాధాన్యత:**
ఈ కార్యక్రమం మరో విశేషానికి వేదికైంది. వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పాటిస్తూ, వేదికపై ఆరు చరణాల వందేమాతరాన్ని ఆలపించారు. సాధారణంగా రెండు చరణాలే పాడే ఆనవాయితీకి భిన్నంగా జరిగిన ఈ ఆలాపన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జనగణమన, తమిళ తాయి వాళ్తు గీతాలను కూడా ఆలపించారు.

**జైత్రయాత్ర మొదలైంది** విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 70 ఏళ్ల తర్వాత ద్రవిడ ప్రధాన పార్టీలు కాకుండా మరో పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా టీవీకే శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. మదురై, తిరుచిరాపల్లి వంటి ప్రధాన నగరాల్లో అభిమానులు టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ పండుగ చేసుకుంటున్నారు.

## అమ్మంటే ఆకాశమంతా త్యాగం

**పెనమలూరు మే 10:** “ఈ ప్రపంచంలో దేవుడు సైతం ప్రథమ స్థానాన్ని తల్లికే ఇచ్చారు. అలాంటి మాతృమూర్తులను గౌరవించడం మరియు వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాలలోని వృద్ధ మహిళల ఆశ్రమంలో నిర్వహించిన మదర్స్ డే వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి ఆశ్రమ తల్లులతో సమయం గడిపారు.

**తల్లుల చెంతకు చేరి..**పిల్లలకు దూరంగా ఆశ్రమంలో ఉంటున్న మాతృమూర్తులకు చిన్న ఆనందాన్ని పంచాలని, వారి దీవెనలు తీసుకోవాలనే ఉద్దేశంతో తాను ఇక్కడికి వచ్చానని మంత్రి అనిత భావోద్వేగంతో చెప్పారు. “తల్లి తన బిడ్డ కోసం పడే ప్రసవ వేదన, వారిని పెంచి పెద్ద చేయడానికి చేసే త్యాగాలు వెలకట్టలేనివి. అలాంటి తల్లులు వృద్ధాప్యంలో ఇబ్బంది పడకూడదు. వాళ్లకు అండగా నిలవాల్సిన అవసరం మనందరిపై ఉంది” అని ఆమె స్పష్టం చేశారు.

**నేటి తరానికి పాఠం:**సేవా దృక్పథాన్ని అలవర్చాలనే ఉద్దేశంతో మంత్రి అనిత తన ఇద్దరు పిల్లలను కూడా ఈ కార్యక్రమానికి తీసుకువచ్చారు. వారితో కలిసి ఆశ్రమ మహిళల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వాసవి మహిళా మండలి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆమె అభినందించారు. అక్కడి మహిళల కళ్లలో కనిపిస్తున్న ఆనందం తనకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని తెలిపారు.

**లోకేశ్ స్ఫూర్తితో ముందుకు..**
మహిళల గౌరవం మరియు భద్రత విషయంలో మంత్రి నారా లోకేశ్ చూపుతున్న చొరవ, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అనిత ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తల్లులందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో మహిళలకు ఇచ్చే గౌరవ స్థానాన్ని కాపాడాలని కోరారు.

## రాజకీయాలు ముగిశాయి.. ఇక అభివృద్ధి ఉత్సవమే

హైదరాబాద్ మే 10: హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదని, అది ఒక లి’అభివృద్ధి ఉత్సవం’లి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రణాళిక చేసిన ‘వికసిత్ భారత్’ లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం భుజం భుజం కలిపి నడుస్తుందని ఆయన ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు.

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి:**“ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పుడు రాజకీయాలు మాట్లాడాల్సిన పని లేదు.. కేవలం అభివృద్ధి గురించే మాట్లాడదాం” అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం అందరినీ ఆకర్షించింది. ప్రధాని మోదీ ఆశీస్సులు ఉంటే తెలంగాణ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై మోదీ ప్రత్యేకంగా రెండు గంటల సమయం కేటాయించి సమీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఆర్థిక వ్యవస్థలో తెలంగాణే కీలకం:**
దేశ జనాభాలో తెలంగాణ వాటా కేవలం 3 శాతమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీకి 5 శాతం వాటా అందిస్తోందని సీఎం గుర్తుచేశారు. భవిష్యత్తులో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ నుంచి 10 శాతం వాటా ఇచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చడమే ధ్యేయం.

**ప్రధాని ముందు ఉంచిన కీలక విన్నపాలు:**
హైదరాబాద్ సహా దేశంలోని ఆరు ప్రధాన నగరాలు (ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు) దేశాభివృద్ధికి ఇంజన్లుగా పనిచేస్తున్నాయని, వీటిని కేంద్రం మరింత ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా:

1. మెట్రో విస్తరణ మరియు ఫ్యూచర్ సిటీ నిర్మాణం.
2. మూసీ నది పునరుద్ధరణలి ప్రాజెక్టు.
3. రీజనల్ రింగ్ రోడ్ మరియు రేడియల్ రోడ్ల నిర్మాణం.
4. హైదరాబాద్ - మచిలీపట్నంలి మధ్య 12 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవేకు సహకారం.

“మోదీకి విశాల హృదయం ఉందని కిషన్ రెడ్డి చెబుతుంటారు.. అదే హృదయంతో తెలంగాణ ప్రాజెక్టులకు సహకరించాలని కోరుతున్నాను” అని రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు. ప్రధాని మరియు ముఖ్యమంత్రి ఒకే వేదికపై రాష్ట్ర అభివృద్ధి గురించి పరస్పర సహకార ధోరణితో మాట్లాడటం పట్ల సభికులలో ఆనందం వ్యక్తమైంది.

## యాక్షన్ ప్లాన్!

హైదరాబాద్ మే 10: తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రంగంలోకి దిగుతున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు 12న (మంగళవారం) మధ్యాహ్నంలి పార్టీ కీలక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశానికి కొనసాగింపుగా ఈ భేటీ జరగనుంది.
కీలక నేతల హాజరు:ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనమండలి ప్రతిపక్ష నేతతో పాటు అసెంబ్లీ, మండలి పక్షాల డిప్యూటీ లీడర్లు హాజరుకానున్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**ప్రధాన చర్చాంశాలు:**
క్షేత్రస్థాయి బలోపేతం: పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం మరియు నూతన ఇన్‌చార్జుల నియామకంపై సుదీర్ఘంగా చర్చించనున్నారు.ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తున్న తీరును సమీక్షించి, భవిష్యత్తులో చేపట్టాల్సిన ఆందోళన కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల (పరిషత్) ఎన్నికలు మరియు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యనేతలకు కేసీఆర్ కీలక సూచనలు చేయనున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలకు కేసీఆర్ ప్రత్యేక బాధ్యతలు అప్పగించనున్నారు. పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతూ, ప్రజా క్షేత్రంలోకి బలంగా వెళ్లేందుకు ఈ సమావేశం ఒక రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయనుంది.

## ఇంటర్ విద్య విలీనంపై సర్కార్ వెనక్కి

హైదరాబాద్ మే 10: తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలన్న ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి వెనక్కి తగ్గింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాత పద్ధతిలోనే అడ్మిషన్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**ఉన్నతస్థాయి సమీక్ష - కీలక నిర్ణయం:**
ఇంటర్ బోర్డు విలీనంపై సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ కె రామకృష్ణారావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విలీన ప్రక్రియ వల్ల ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండటం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. విలీనంపై అధ్యాపక సంఘాలు, ప్రైవేట్ యాజమాన్యాల నుంచి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో, అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సీఎం అభిప్రాయపడ్డారు.

**కేకే కమిటీ అధ్యయనం:**తెలంగాణ నూతన విద్యా విధానం రూపకల్పన కోసం నియమించిన లికేకే కమిటీలి ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదికపై శాసనసభలో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అప్పటివరకు ఇంటర్ బోర్డు స్వయంప్రతిపత్తి కొనసాగుతుందని, ప్రవేశాల ప్రక్రియలో ఎలాంటి గందరగోళం ఉండదని అధికారులు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయాన్ని అధ్యాపక సంఘాల నేతలు మధుసూదన్‌రెడ్డి, సురేశ్ మరియు టీపీజేఎంఏ అధ్యక్షుడు గౌరి సతీశ్ స్వాగతించారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# మేర కులస్తులను అన్ని విధాల ఆదుకుంటాం

**- హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హన్మకొండ, మే 10(ప్రజా ముద్ర న్యూస్) : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తోందని హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండలో నిర్వహించిన ‘మేర సదస్సు’కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, బడ్జెట్‌లో నిధులు కేటాయించి, చైర్మన్లను నియమించిందని గుర్తు చేశారు. హన్మకొండ నియోజకవర్గంలో మేర కులస్తుల ఆత్మగౌరవ భవనం (కమ్యూనిటీ హాల్) కోసం తప్పనిసరిగా భూమిని కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలులో మేర కులస్తులకు కార్పొరేషన్ ద్వారా తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.




హన్మకొండకు చెందిన సంఘ వెంకటరాజం ను మేర కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా నియమించడం ఈ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం, వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణలను మేర కులస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారికి, మంత్రివర్గానికి మరియు ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కులస్తుల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హన్మకొండ మేర సంఘం అధ్యక్షుడు రామగిరి సుధాకర్, కార్యదర్శి గూడూరు ప్రభాకర్, టైలర్ వృత్తి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కీర్తి జయంత్, మహిళా అధ్యక్షురాలు కుసుమ రాణి, వరంగల్ మేర సంఘం అధ్యక్షులు రామగిరి రాజు, మాడిశెట్టి మహేష్, రాయబారపు సంతోష్, గట్ల రవీందర్, గూడూరు రాకేష్, సోమ వెంకట్, న్యాయవాది ఓడపల్లి శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గుంతూరు గ్రామంలో వైభవంగా మైలేరు పండుగ

## విజేతలకు బహుమతులు అందజేసిన గౌరవ శాసనసభ్యులుడాక్టర్ కలికిరి మురళీమోహన్



**బంగారుపాళ్యం మే 10** బంగారుపాళ్యం మండలం,గుంతూరు గ్రామంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన మైలేరు పండుగ ముగింపు వేడుకలకు మన పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పరుగు పందాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే గారు స్వయంగా బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఇటువంటి గ్రామీణ క్రీడలు మన సంస్కృతికి చిహ్నాలని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండలఅధ్యక్షులు ధరణిప్రసాద్, యువనాయకులు ,ఎన్.పి.విక్రమ్,ఎన్.పి.పృథ్వీ, సుకుమార్ నాయుడు,స్థానిక నాయకులు, నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక స్వామి వారి సేవలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కాణిపాకం



స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం లో శ్రీ స్వామివారిని దర్శించుకున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ ) వివేక్ యాదవ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,జిల్లా ఎస్పీ తుషార్ డూడి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం స్వామివారి జ్ఞాపికను అందజేసిన దేవస్థానం ఈ.వో పంచల కిషోర్ ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జెసి గోవిందరావు, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ వాసు, చిత్తూరు డిఎస్పి వెంకటరమణ, సి.ఐ శ్రీధర్ నాయుడు,ఐరాల ఎమ్మార్వో, కాణిపాకం ఎస్.ఐ, తదితరులు పాల్గొన్నారు,

# మతసామరస్యాన్ని కాపాడాలి

## కడప అల్మాస్ పేటలో జరిగిన సంఘటన దురదృష్టకరం అందుకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి.

## డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..

**బద్వేల్. మే. 10** కడప నగరంలో అల్మాస్ పేటలో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఇలాంటి సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠినంగా శిక్షించాలని అలాగే మత సామరస్యం కాపాడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పోరుమామిళ్ల డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నం ఏం సుందరయ్య లో సంయుక్త ప్రకటనలో వారు అధికారులను కోరారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... కడప నగరం జిల్లా మత సామరస్యానికి ప్రతికని వారు కొనియాడారు అలాంటి జిల్లాను గలాటాలకు అవకాశాలు లేకుండా చూడాలని వారు కోరారు కడపలో జరిగిన సంఘటనలో పోలీసులు అధికారులు గాయపడడం చాలా బాధాకరమని తెలిపారు వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు కనుక మతసామరస్యానికి మన జిల్లా ప్రతీక గా ఉందని తెలిపారు కనుక మత సామరస్యాన్ని కాపాడాలని వారు కోరారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం జోక్యం చేసుకొని నివారించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి సంఘటనలపై విచారణ జరిపి అందుకు బాధ్యులైనటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# గండిక్షేత్ర మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న బీటెక్ రవి



**కడప రూరల్** కడప జిల్లాలోని చక్రాయిపేటపవిత్రమైన గండిక్షేత్రంలో వైభవంగా నిర్వహించిన మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.గండిక్షేత్రం ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోందనిగండిక్షేత్రం వంటి పుణ్యక్షేత్రాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని బీటెక్ రవి గారు అన్నారు.మహాకుంభాభిషేక మహోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు ,పాలకమండలి చైర్మన్, సభ్యులు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు అనిఅభినందించిన బీటెక్ రవి గారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ మద్దతుతో విజయ్ తమిళనాడు సీఎం కావడం హర్షనీయం

## --బిజెపి ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసింది

## --అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్

**రాయచోటి,** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తమిళనాడు రాష్ట్రంలో తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వం ఏర్పాటు కావడం సంతోషకరమైన విషయమని అన్నమయ్య డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ సెక్రటరీ అమీర్ అన్నారు.ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఐ, సిపిఎం, విసికే,ఐయూఎంఎల్ పార్టీలు తమిళనాడులో టీవీ కె పార్టీకి మద్దతు ఇచ్చారని చెప్పారు. బిజెపి ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసింది అన్నారు. దక్షిణాదిలో ఇప్పటికే కేరళ, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయని, ఇప్పుడు



తమిళనాడులో కూడా కాంగ్రెస్ మద్దతుతో టీవీ కె ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో సంతోషాన్ని, ఆనందాన్ని, ఉత్సవాన్ని నింపిందిన్నారు.ఈ జ్ఞానాన్ని ఇలాగే కొనసాగితే రేపు వచ్చే లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో మోడీని గద్దె దించి ఇంటికి సాగనంపి ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమని ఈ సందర్భంగా అమీర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# దూదర్శిని కలిపింది ఇద్దరిని మూవీ కి పుష్ప సుకుమార్ ఆశీస్సులు

**రాయచోటి** హీరోకు ఫ్యాన్స్ ఉంటారు..హీరోయిన్స్‌కి ఫ్యాన్స్ ఉంటారు..రాజకీయ నాయకులకు ఫ్యాన్స్ ఉంటారు.. కానీ దర్శకునికి ఒక హీరో అభిమాని అయితే..దాని ఫలితం ఎలా ఉంటుంది? ఆయన మీద ఉన్న అభిమానం వ్యక్తీకరిస్తే ఏ రేంజ్‌లో ఉంటుంది అని చెప్పడానికి ఇదొక నిదర్శనం. వివరాల్లోకి వెళితే, సువీక్షిత్ బొజ్జా అనే నవ హీరో ఎన్నో ఏళ్ళుగా దర్శకుడు సుకుమార్ కు వీరాభిమాని. పాన్ ఇండియా చిత్రం 'పుష్ప'తో భారతదేశం గర్వించదగ్గ దర్శకులలో ఒకరిగా నిలిచిన సుకుమార్ పై ఉన్న ప్రేమతో, అభిమానంతో.. ఇప్పటి వరకు ఏ అభిమాని కూడా చేయని గతంలో ఓ గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టి దానిని విజయవంతంగా పూర్తి చేశాడు. సుకుమార్ ఆశీస్సులు అభిమానాన్ని చూరగొన్నారు. సరిగ్గా నాలుగేళ్ల తర్వాత 'దూరదర్శిని' అనే సినిమాలో హీరోగా నటించిన సువీక్షిత్ తన సొంత గ్రామమైన ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలోని ప్రస్తుతం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ గాలివీడు మండలం బోరెడ్డిగారి పల్లి గ్రామంలో.. ఆయన సొంత వ్యవసాయం భూమి లో రెండున్నర ఎకరాల భూమిలో దర్శకుడు సుకుమార్ రూపాన్ని వచ్చేటట్లు వరి పంటతో సాగు చేశారు. దాదాపు 50 రోజుల వ్యయప్రయాసలతో.. ఆ పంటను సుకుమార్ రూపానికి తీసుకువచ్చాడు. ఇలా అభిమానాన్ని చాటుకున్న సువీక్షిత్ నాడు అందరి దృష్టిని ఆకర్షించి హాట్ టాపిక్‌గా మారాడు.ఈ సాగుచేసిన పంట భూమిని ఆ



రూపానికి తీసుకువచ్చిన తర్వాత.. డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడంతో పాటు..సుకుమార్ పేరు మీద ఓ ప్రత్యేక పాటను రెడీ చేశాడు. సుకుమార్ రూపంతోపాటు..'పుష్ప 2' అని కూడా వరిసాగు చేయడం..అటు అల్లు అర్జున్ అభిమానులను ఆకట్టుకున్నది. నాడు ఈ సాంగ్‌ను, వీడియోను చూసిన సుకుమార్ "నా నోట మాట రావడం లేదు.. నా కళ్లు చెమర్చాయి. ఓ మనిషి మీద ఇంత అభిమానం ఉంటుందా?.." అంటూ అందరి సమక్షంలో సువీక్షిత్‌ని అభినందించారు. దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది.దూరదర్శిని సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అన్నారు. మే 15 న దూరదర్శిని కలిపింది ఇద్దరిని అనే ఉపశీర్షిక తో వస్తున్న మూవీ హీరో సువిక్షత్ ను ఆదివారం తన నివాసంలో ఆశీర్వదించి గుండెలకు హత్తుకున్నారు.

# సిఎం విజయ్ చిత్ర పటానికి పాలాభిషేకం

**కడప** కడప జిల్లాలోని వేంపల్లె లో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ చిత్ర పటానికి వేంపల్లెలో పాలాభిషేకం చేపట్టారు. ఆదివారం సాయంత్రం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో దళిత నాయకులు సంబరాలు చేసుకున్నారు. అలాగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు చిపిరి ఈశ్వరయ్య మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో దళపతినైనా జోసఫ్ విజయ్ ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో ఎన్నో ఉడుదడుకులు ఎదుర్కోని ప్రజలు మన్ననలు పొంది పార్టీ పెట్టిన రెండు సంవత్సరాల్లోనే ముఖ్యమంత్రి కావడం హర్షణీయమని చెప్పారు. పేద బడుగు బలహీన మైనార్టీ వర్గాలు కోసం అంబేద్కర్ బాటలో నడుస్తానని తమిళనాడు సిఎం విజయ్ చెప్పడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన హామీల్లో ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సుతో పాటు అనే సంక్షేమ కార్యక్రమాలపై మొదటి సంతకం చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎపి ఎం ఆర్ పి పులివెందుల ఇన్ చార్జ్ కమ్మటి నాగేంద్ర, ఎంఆర్ పిఎస్ మండల ఇన్ చార్జ్ పాలెం భరత్, బహుజన సమాజ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తాళ్లపల్లి ఆంజనేయులు, కామనూరు శ్రీనివాసులు, వేముల కాంగ్రెస్ ఇన్ చార్జ్ చాగలేటి వెంకటేష్ బాబు, కొమ్మది శ్రీ సాయి పాల్గొన్నారు.



# టిడిపి నాయకుల ఆస్తులను ధ్వంసం చేసిన వైసీపీ కి చెందిన 8 మంది అరెస్టు., 15 రోజులు డిమాండ్.

**చంద్రగిరి** రామచంద్రపురం: మండలంలోని సొరకాయల పాల్యం గ్రామానికి చెందిన కాయం గంగయ్య, వెంకట మునిలకు చెందిన గ్రామ కంఠంలో నిర్మించుకున్న షెడ్లు, ఇనుపకంచను ధ్వంసం చేసిన వైసీపీ రౌడీలు 8 మంది అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరిచగా న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై భక్తవత్సలం తెలిపారు. స్థానిక పోలీసుల కథనం మేరకు సొరకాయల పాలెం రెవిన్యూ లెక్క దాఖలాలోని గ్రామ కంఠం సర్వే నెంబర్ 106/1 చెందిన భూములు హైకోర్టు ఆదేశాల మేరకు కాయం గంగయ్య, వెంకట మునులు రెండు షెడ్లు, రాతి కూసాలతో ఏర్పాటు చేసుకున్న ఇనుప కంచెను ఏడవ తేదీ అర్ధరాత్రి స్థానిక వైసీపీ రౌడీలు కుప్పం భాస్కర్ యాదవ్ అతని అనుచరులు షెడ్లను కూల్చివేసి , కంచెను ధ్వంసం చేశారు. సుమారు మూడు నెలలు రూపాయల విలువైన షెడ్లు, కంచెను వైసిపి రౌడీలు ధ్వంసం చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు దీనిపై గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి ధ్వంసం చేసిన వారిలో కొంతమందిని అరెస్టు చేసి పుత్తూరు కోర్టుకు హాజరు పరచడంతో 15 రోజులు రిమాండ్ విధించారు. మరి కొంతమంది నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ భక్తవత్సలం తెలిపారు. వైసీపీ నాయకులకు అధికారం కోల్పోయినప్పటికీ, రౌడీయిజం చేయడంలో వెనుకాడకుండా చొరబడడం చూస్తుంటే వైసీపీ నాయకుల దౌర్జన్యం ఏ స్థాయిలో ఉందోనని సొరకాయల పాల్యం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా ఆర్ సి పురం పోలీసులు సొరకాయల పాలెం లో ఫికిట్టింగ్ ఏర్పాటు చేసి శాంతి భద్రతులను పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.



## కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడిపై దాడి చేయటం బాధాకరం




గోరంట్ల,:కడప లో హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించాలని ఈ సందర్భంగా పట్టణం లో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను ధ్వంసం చేసి ఎందుకు తొలగించినారని ప్రశ్నించి న హిందూ సంఘాల పై అదేవిధంగా కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడిపై దాడి చేయటం, అరాచక శక్తుల జోలికి పోకుండా ప్రజాస్వామ్య యుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు ఈ విధంగా దాడులకు దిగుతారా అని ఈ విషయాన్ని ప్రశ్నించిన కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు సుబ్బారెడ్డి పై పోలీసుల చేయి చేసుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు,పండుగలను జరుపుకునే స్వేచ్ఛ కూడా లేదా అని ప్రశ్నిస్తున్నా మన్నారు, దీనిపై సమగ్ర విచారణ జరిపి బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై చేయి చేసుకున్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జనసేన రాష్ట్ర నాయకుడు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని కలసిన గోరంట్ల జనసేన నాయకులు



గోరంట్ల, :జనసేన పార్టీ స్థానిక ఎన్నికలు నియోజకవర్గల పునర్విభజన అధ్యాయన సమావేశం ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగింది ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులు గా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అనంతపురం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టీసీ వరుణ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు , ఈ సందర్భంగా గోరంట్ల జనసేన నాయకులు రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి బొకే అంద జేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సురేష్. జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్. జిల్లా పోగ్రామింగ్ కమిటీ సభ్యుడు వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్. నియోజకవర్గం నాయకుడు అనిల్ కుమార్. మందల పల్లి రామాంజి. శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రావతి భావనా ఋషీశ్వరుల స్వామి వసంతోత్సవం

తాడిపత్రి, పట్టణంలోని శ్రీ మార్కండేయ ఆలయంలో శ్రీ భద్రావతి భావనా ఋషీశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వసంతోత్సవం ఘనంగా జరిగింది. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుంచి సోమవారం వరకు రోజుకో ఉత్సవంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణంలో ఊరేగించారు. అనంతరం పద్మశాలి సంఘ సభ్యులు, కులస్తులు కలసి రంగులు జల్లుకొని,వసంతోత్సవం జరుపుకున్నారు. అనంతరం పద్మశాలి కులస్తులకు విందు భోజనం నిర్వహించారు. సోమవారంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు దామోదర్ దాసు, వైస్ ప్రెసిడెంట్ వద్ది దామోదర్, కార్యదర్శి నరసయ్య, న్యాయ సలహాదారు సతీష్, కోశాధికారి చెన్నా రంగేశ్, గౌరవాధ్యక్షుడు చెన్నా రాజగోపాల్, సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## సత్య సాయి వాటర్ సప్లై కార్మికులకు పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

పుట్టపర్తి, : ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని 850 గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే సత్యసాయి వాటర్ సప్లై స్కీంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి ఉన్న ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని కార్మిక,కర్షక భవన్ లో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాల కోసం సత్యసాయి వాటర్ సప్లై స్కీం కార్మికులు ఆరు రోజుల నుండి చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు అధ్యక్షతన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాలలో 850 గ్రామాలకు మంచినీటి సరఫరా చేస్తున్న సత్యసాయి నీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకి ఐదు నెలల జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. జీతాలు చెల్లించకపోతే కుటుంబాలను కార్మికులు ఎలా పోషించుకుంటారని ప్రభుత్వాన్నివారు ప్రశ్నించారు.సత్యసాయి వాటర్ సప్లై స్కీమ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.బకాయి జీతాల కోసం సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మెకు వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. తక్షణమే ఉమ్మడి అనంతపురం, సత్యసాయి



జిల్లాల కలెక్టర్లు స్పందించి కార్మికులకు రావాల్సిన ఐదు నెలల బకాయి జీతాలు చెల్లించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, బాల్ల అంజి, కౌలు రైతు సంఘం నాయకులు కదిరప్ప, సిఐటియు నాయకులు రామకృష్ణ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శ్రావణి, ఐఎఫ్టియు నాయకులు రంగనాథ్, నాగేంద్రప్రసాద్, ఓబులేసు సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతకాయల నరేష్,రవి బీడీ కార్మిక సంఘం నాయకులు బాబ్జాన్, డివైఎఫ్ఐ నాయకులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యా కుసుమాలను అభినందించిన మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్

గోరంట్ల, :ఇటీవల వెలువడిన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో మాదిగ విద్యార్థినీ, విద్యార్థులు తమ సత్తాను చాటి ఇతర విద్యార్థులతో పోటీపడుతూ అత్యధిక మార్కులు సాధించి మొదటి వరుసలో నిలబడ్డారు.ఈ నేపథ్యంలో ఎం ఈ ఎఫ్ నాయకత్వం స్పందించి ఇలాంటి విద్యార్థులను వెలికి తీసి ప్రోత్సహించేందుకు ఆదివారం స్థానిక ఎం ఆర్ సి భవనంలో అభినందన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలో 10 వ తరగతిలో 586 మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు వరసగా 1.వెన్య సౌపర్ణిక విక్రమ్ రావు,2.వరుణ్ సందేశ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూదిలి,3.శ్రీ పతి కుమార్తె దివ్య వానవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. 4.చేతన్ మందలపల్లి,5.నందకుమార్, కుమారుడు ఎన్. భువన రాజ్, గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ,6. కమ్మవారిపల్లి
శివానంద కుమార్తె కుసుమ స్థానిక కేజీబీవీ పాఠశాల.7 నందకుమార్ కుమార్తె ఎన్. హరిణి గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల. లను అభినందిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షతను ఎదుర్కొంటున్న ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల పిల్లలు సమాజం గర్వించే విధంగా చదువుల్లో ఉత్తమ ప్రతిభను కనపరుస్తూ ఇతర వర్గాలకు తీసిపోని విధంగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అలాగే క్రొత్త విద్య విధానం నిర్వహించారు.భవిష్యత్తులో పిల్లల విద్య, వృత్తి మార్గానికి మార్గదర్శకత్వం చేస్తూ, ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అలాంటి విషయాలు పైన విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గం అధ్యక్షులు పి వి నాగరాజు, ఎం ఈ ఎఫ్ కార్యవర్గ సభ్యులు నాగేష్, గోరంట్ల ప్రధాన కార్యదర్శి ఓబులేసు చర్మాల విశ్వనాథ్ ముఖ్య నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ ఓబులేసు, వెలుగు ఏపిఎం నారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మి నరసప్ప, గుమ్మయగారిపల్లి రమేష్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.




## టీచర్ జీవితంలో టి.ఎల్.ఎం (అభ్యాసన బోధనా సామాగ్రి) ఎలా ఉపయోగపడుతుంది

### తెలుగు భాషో పాధ్యాయులు సుగాలి శరత్ నాయక్

హిందూపురం, :ఉపాధ్యాయ వృత్తిలో టి.ఎల్.ఎం.(అభ్యాసన బోధనా సామాగ్రి) ముఖ్య పాత్రను పోషిస్తుంది. ఇది ఉపాధ్యాయులకు ఉన్న బ్రహ్మాస్త్రం లాంటిది. పాఠ్యపుస్తకంలో ఉన్న క్షుణ్ణ విషయంలను పిల్లల మెదడుకు సులభంగా ఎక్కించడానికి టి.ఎల్.ఎం బాగా పని చేస్తుంది. ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలకి అర్థంకావడం కోసం సులభతర పద్ధతిని ఎంచుకోవాలి. చెప్పడం వేరు, చూపించడం వేరు.ఉదాహరణకు తెలుగు పాఠ్య భోదనలో గుణింతాలనుతీసుకున్నట్లయితే, మామూలుగా బోర్డ్ మీద గుణింతాలను రాసి పలికించడం. ద్వారం పిల్లలతో ఆకర్షణశక్తి అనేది అంతగా పని చెయ్యదు, అకాబట్టి అట్టపెట్టె తీసుకొని దానిని ఒక గిటార్లాగా తయారు చేసి, వాటి పై గుణింతాలను రాసి చూపిస్తే 2 నిమిషాల్లో అర్థం అవుతుంది. టి.ఎల్.ఎం వల్ల " చూసిటి.ఎల్.ఎం లేకపోతే తరగతి గది నిద్రపోతుంది. అందుకే నేర్చుకున్నారు. అనే ఫీల్ వస్తుంది.తరగతి గదిలోకి వెళ్లేముందు టీచర్ చేతిలో ఒక చార్ట్, ఒక ఫ్లాష్ కార్డ్, ఒక గ్లోబ్ ఉంటే చాలు, పిల్లల కళ్ళు మీ మీదే ఉంటాయి. అప్పుడు 45 నిమిషాలు పిరియడ్ కూడా 10 నిమిషాలు అనిపిస్తుంది. పిల్లలతో పాటు టీచర్ కి కూడా బోర్ కొట్టదు.ఒకే తరగతి గదిలో బాగా చదివే పిల్లలుఉంటారు. బాగా అర్థం చేసుకునే వారుంటారు, సరిగా చదవని పిల్లలు ఉంటారు. పాఠ్య పుస్తకాన్ని మాత్రమే ఉపయోగించి పాఠం చెబితే సరిగా చదవని పిల్లలు చాలా వరకు వెనుకబడతారు. ఈ టి.ఎల్.ఎం ని ఉపయోగించి ఒక్క విద్యార్థికి ఒక్క విధంగా చెప్పవచ్చు.ఉదాహరణకు లెక్కల్లో భాగాలు చెప్పడానికి చపాతీని 4 ముక్కలుగా చేసి చూపిస్తే, వాటిని తినేసి అయినా సరే 4 భాగాలు అంటే ఏంటో అసలు మర్చిపోడు. అప్పుడు టీచర్ కి విద్యార్థి మీద కాన్ఫిడెన్స్ వస్తుంది.ఇక పాఠశాలలో ప్రొద్దున ప్రార్థనా సమావేశంలో.మైకు పట్టుకుంటే వణుకు వచ్చినట్టు, టి.ఎల్.ఎం లేకుండాం పాఠం చెబితే ఎక్కడ పిల్లలు.
సందేహాలనుఅడుగుతారోనన్న భయం టీచర్ కి వస్తుంది. అదే ఒక మంచి టి.ఎల్.ఎం టీచర్ వృత్తి లో ఉంటే, " నేను ఏ ప్రశ్నకైనా జవాబు చూపించి చెప్పగలను" అనే ధైర్యాన్ని టి.ఎల్.ఎం ఇస్తుంది. విద్యార్థి విషయానికి వస్తే తాను 3వ తరగతి పాఠ్య పుస్తకంలో ఏ పేజీని చదివారో గుర్తుండదు. అదే టీచర్ తెచ్చిన గూండాల తూర్, గ్లోబ్, ఇతర టి.ఎల్.ఎంపరికరాలు చాలా బాగా గుర్తుంటాయి. ఈ టి.ఎల్.ఎం అనేది విద్యార్థి మెదడులో ఒక ముద్రించినటువంటి ఫోటీగా గుర్తుంటుంది. 10 సంవత్సరాల తరువాత కూడా మా మాస్టారు ఇలా చేసి చూపించారు" అని తన మిత్రులతో చెప్పుకుంటారు. ఒక టీచర్ కి తన సొంత టి.ఎల్.ఎం చాలా గొప్పది. మార్కెట్లో దొరికే టి.ఎల్.ఎం కన్నా టీచర్ సొంతంగా తయారు చేసినటువంటి టి.ఎల్.ఎం కి సామర్థ్యం అంటే పవర్ ఎక్కువగా ఉంటుంది. టీచర్ సొంతంగా టి.ఎల్.ఎం నుతయారు చేసినట్లయితే తక్కువ ఖర్చుతో పూర్తి అవుతుంది. పల్లెప్రాంతాల విద్యార్థులకు శాంపిల్ బొమ్మకన్నా, మామిడి పండు ఆకారాన్ని చూపిస్తేతొందరగా ఆకర్శితులవు తారు. ఈ టి.ఎల్.ఎం చేసే పద్ధతిలో టీచర్ కూడా కొత్తగా ఆలోచిస్తాడు. ఆ ఆలిశిచన పాఠాన్ని భేదించే పద్ధతిని మారుస్తుంది. టీచర్ సొంతంగా తయారు చేసి తెచ్చినటువంటి టి.ఎల్.ఎం లను పిల్లలకు చూపిస్తే, పిల్లలుకుండా" మా సార్, మేడం సొంతంగా చేసి తెచ్చారు" అని వారి తల్లిదండ్రులకు చెబుతారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా మీరు చాలా బాగా చేస్తున్నారు" అని మీ సామర్థ్యాన్ని కష్టాన్ని గుర్తించి అభినందనలు తెలుపుతారు."చివరిగా ఒక్క మాట, పాఠ్యపుస్త కాలుటీచర్ను ఉద్యోగిని చేస్తే, టి.ఎల్.ఎం టీచర్ని "గురువు"ని చేస్తుంది. విద్యార్థుల, పిల్లల కళ్ళలో " మాకు చాలా బాగా అర్థమయ్యింది సార్" అనే గొప్ప వెలుగునుటి.ఎల్.ఎం తప్పనిసరిగా ఉపయోగించాలన్నది నా అభిప్రాయమని తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు ఎంపీడీఓ కార్యాలయంలో



హిందూపురం: హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ సూచనలతో హిందూపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దామోదరమ్మ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగనుందని పేర్కొన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను స్వీకరించి వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకునేందుకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించినట్లు వెల్లడించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ కోరారు.

## గాయపడిన కడప సి.ఐ నరసింహా రాజు ను ఇంటికి వెళ్లి పరామర్శించిన డి.ఐ.జి కోయ ప్రవీణ్, ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

కడప, శనివారం అల్మాస్ పేట సర్కిల్ ఘటనలో రాళ్లదాడిలో



తలకు రాయి తగిలి తీవ్రంగా గాయపడిన కడప తాలూకా సి.ఐ నరసింహ రాజు ను ఎర్రముక్కపల్లి లోని ఆయన ఇంటికి వెళ్లి కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్, కడప జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పరామర్శించి వారి యోగ క్షేమాలు విచారించారు. ఘటన తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గుంతూరు గ్రామంలో వైభవంగా మైలేరు పండుగ

### విజేతలకు బహుమతులు అందజేసిన గౌరవ శాసనసభ్యులుడాక్టర్ కలికిరి మురళీమోహన్

బంగారుపాళ్యం బంగారుపాళ్యం మండలం,గుంతూరు గ్రామంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన మైలేరు పండుగ ముగింపు వేడుకలకు మన పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పరుగు పందాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే గారు స్వయంగా బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఇటువంటి గ్రామీణ క్రీడలు మన సంస్కృతికి చిహ్నాలని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండలఅధ్యక్షులు ధరణిప్రసాద్, యువనాయకులు ,ఎన్.పి.విక్రమ్,ఎన్.పి.పృథ్వీ, సుకుమార్ నాయుడు,స్థానిక నాయకులు, నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# బుడగ జంగాల సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### బుడగ జంగాల సమస్యల పరిష్కారం చంద్రబాబుతోనే సాధ్యం...

### వైసీపీ ఐదేళ్ల పాలనలో బుడగ జంగాలను పట్టించుకున్న వారు శూన్యం

### త్వరలోనే సీఎం వద్దకు బుడగ జంగాల ప్రతినిధులు

### బుడగజంగాలకు ఎస్సీలకు వర్తించే పథకాలు అమలు చేయడం గొప్ప నిర్ణయం

### మడకశిర శాసన సభ్యులు ఎం.ఎస్.రాజు

మడకశిర(పుట్టపర్తి),:రాష్ట్రవ్యాప్తంగా బేడ, బుడగజంగాల సామాజికవర్గం ఏళ్లతరబడి ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆ సామాజికవర్గం తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. అనంతపురం పట్టణంలో బేడ, బుడగజంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ఎం.ఎస్.రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బేడ, బుడగజంగాల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి గాను ఎం.ఎస్.రాజు ని ఆ సామాజికవర్గ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ..బేడ, బుడగజంగాల దీర్ఘకాల సమస్యల్ని పరిష్కరించిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఉన్న ఈ సమస్య ఎవరూ పట్టించుకోలేదు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు దృష్టికి బేడ, బుడగజంగాల సమస్యలను తీసుకెళ్లిన వెంటనే జేసీ శర్మ ఏకసభ్య కమిషన్ ను చంద్రబాబు నియమించారు. ఆ జేసీ శర్మ కమిషన్ రాష్ట్రంలోని 13జిల్లాల్లో పర్యటించి, వారి జీవన స్థితిగతులను పరిశీలించి, వారి సమస్యలను అధ్యయనం చేసి ఆ రిపోర్టును కేంద్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు అందజేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం జేసీ శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి తీర్మానం పంపించింది. బేడ, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని ఆ తీర్మానం ద్వారా కోరింది. తదనంతరం ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల తన పాలనలో బుడగ జంగాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు. పులివెందుల నుండి ఇచ్ఛాపురం వరకు బుడగ జంగాల సమస్యలపై సైకిల్ యాత్ర చేసినా....కన్నెత్తి చూడలేదు. బేడ, బుడగజంగాల హక్కులకు జీఓ-144 గొడ్డలిపెట్టుగా మారింది. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చినప్పటి నుండి బుడగ జంగాల సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నాం. ఇటీవల నిర్వహించిన జిల్లా కలెక్టర్ల 7వ సమావేశంలో సీఎం చంద్రబాబుగారు బుడగ జంగాల సమస్యల్ని పరిష్కరించడానికి చేసిన ప్రకటన ఒక అద్భుత ఘట్టం. ఉద్యోగాల విషయంలో తప్ప, ఎస్సీలకు వర్తింపజేసే పథకాలన్నీ బుడగ జంగాలకు వర్తింప జేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే సమయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి, దళిత ఎమ్మెల్యేగా నేను బుడగజంగాలను ఎస్సీ జాబితాలో ఉపకులంగా చేర్చాలని సీఎం చంద్రబాబు ని కోరాం. చంద్రబాబుగారు ఆ మేరకు ఒప్పుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి బుడగ జంగాలకు ఎస్సీ హోదా వచ్చిన వెంటనే రాష్ట్రంలో దళితులకు అమలయ్యే రిజర్వేషన్ వారికి కూడా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. బుడగ జంగాల సమస్యను కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు కూడా చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే శు భవార్త వింటాం అనే నమ్మకం ఉంది. బుడగ జంగాలకు ఎస్సీ పథకాలు వర్తింపజేయాలనే ప్రకటన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలియజేసేందుకు బుడగ జంగాల పోరాట సమితి పెద్దలు వారం రోజుల్లో వెళ్లేందుకు సిద్ధమవు తున్నారు. సీఎం కి బుడగ జంగాల సమస్యలను వివరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బుడగ జంగాల సామాజికవర్గం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు కి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యలమర్తి మధు, తదితరులు ఉన్నారు.






## లేపాక్షిలో కుక్క దాడి కలకలం -- 12 మందికి గాయాలు

లేపాక్షి,:శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి గ్రామంలో ఈరోజు ఒకే కుక్క 12 మందిపై దాడి చేసి కరచడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. విషయం తెలుసుకున్న పంచాయతీ ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీవో శ్రీ ఎస్. శ్రీనివాస్ గారు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు గారితో కలిసి కుక్క కరిచిన బాధితులను పరామర్శించారు. అనంతరం లేపాక్షి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారిని కలిసి బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా లేపాక్షి ప్రభుత్వ ఆసుపత్రిలో 9 మందికి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందించినట్లు వైద్యాధికారి తెలిపారు. ముగ్గురి పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. బాధితులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ గారు వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని అధికారులు హెచ్చరించారు.



## మధుర జ్ఞాపకాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 32 ఏళ్ల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు..

తాడిమర్రి:మండల కేంద్రంలోని ముంటిమడుగు శ్రీ హనుమంతయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు మూడు దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువులైన శ్రీనివాసులు, విజయకుమార్, శ్రీలక్ష్మి, విజయ కుమారి, వీరికి ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. పాఠశాలలో చదువుకున్న రోజుల అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థి దశలోని స్నేహబంధాలు జీవితాంతం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. స్కూల్లో ఈ బ్యాచ్ కు సంబంధించి చదివిన విద్యార్థిని విద్యార్థులు 80 మంది ఉండగా 65 మంది హాజరయ్యారని అన్నారు అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని నిర్ణయించారు. స్కూలుకి సంబంధించి ఉపాధ్యాయులకు స్కూల్లో గుర్తుండిపోయేకి 10 ప్లాస్టిక్ చేర్లను, 50 మీటర్ల వాటర్ పైపును స్కూల్ కి అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి చంద్రబాబు, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన

## పుట్టపర్తిలో ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి,:పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, యువనేత రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యటన సందర్భంగా స్థానికంగా చేస్తున్న ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులు మాజీ మంత్రికి వెల్లడించారు. పర్యటన సందర్భంగా సభా వేదిక తో పాటు వాహనాల పార్కింగ్ స్థలం, ప్రజల సభ ప్రాంగణం మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు, మీడియాకు గ్యాలరీ తదితర ఏర్పాట్లపై మాజీమంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి అధికారులకు తగు సూచనలు చేశారు.





# మంత్రి సవితమ్మపై తప్పుడు ప్రచారం...

## టీడీపీ నాయకులపై అవాస్తవ ఆరోపణలు
## సాక్షి కథనాన్ని ఖండించిన గోరంట్ల టీడీపీ నాయకులు
## అభివృద్ధిని ఓర్వలేక అసత్య వార్తలు ప్రచురిస్తున్నారని మీడియా సమావేశం లో ఖండించిన టీడీపీ నాయకులు

గోరంట్ల,:రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మపై సాక్షి పత్రికలో ప్రచురించిన "100 కోట్ల భూమిపై మంత్రి సవిత అనుచరుల కన్ను" అనే వార్త పూర్తిగా అవాస్తవమని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం గోరంట్ల పట్టణం లోని టీడీపీ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ, 2012--2013 సంవత్సరాల్లోనే హార్మందర్ సింగ్, ఇంద్రజిత్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులు హైకోర్టు ఎన్ ఓ సి ఉత్తర్వుల మేరకు భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.అయితే ఇప్పటివరకు వారు పాస్‌బుక్స్ తీసుకోక పోవడంతో రెవెన్యూ రికార్డుల్లో చేర్చుకునేందుకు ప్రయత్నం చేసినట్లు వివరించారు. ఈ వ్యవహారానికి మంత్రి సవితమ్మ కీ, ఆమె అనుచరులకీ లేదా తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.మంత్రి సవితమ్మ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి అసత్య వార్తలు ప్రచురించిన సాక్షి పత్రికపై చట్టపరంగా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, డైరెక్టర్ నబీ రసూల్, 5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్, గోరంట్ల మేజర్ పంచాయితీ 6 మ్యాన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, నాగేనాయక్, వేణు రాయల్, కురుమాల జయరాం, షేక్ అజ్మతుల్లా, నిమ్మల శ్రీధర్,రామచంద్ర రెడ్డి ,నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మరియు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్

పుట్టపర్తి: పుట్టపర్తిలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఒక ముఖ్యమైన భేటీ జరిగింది. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మరియు టీటీడీ బోర్డు మెంబర్ ఎం.ఎస్. రాజు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరియు టీడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ ప్రత్యేకంగా పాల్గొని జిల్లా సమస్యలపై చర్చించారు.

సమావేశ ముఖ్యాంశాలు:

ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై కలెక్టర్ తో ఎమ్మెల్యే మరియు ఇతర నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ మర్యాదజపూర్వక భేటీలో ఎమ్మెల్యే మరియు వడ్డే వెంకట్ తో పాటు పలువురు కీలక నేతలు పాల్గొన్నారు, సామకోటి ఆదినారాయణ, కూచి హరి, సిమెంట్ పోలన్న, బీవీ చంద్ర, సురేష్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

ఈ సమావేశం అనంతరం ఎమ్మెల్యే మరియు వడ్డే వెంకట్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.



# రాయల చెరువు జెడ్పీ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యాడికి, యాడికి మండలం

గత 20 సంవత్సరాల క్రితం రాయల్ చెరువు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో చదివిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగినది. ఇందులో భాగంగా తమకు బోధించిన ఉపాధ్యాయులందరికీ పుష్పాలతో స్వాగతం పలకడం ఉపాధ్యాయులకి ఆనందాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాటి జ్ఞాపకాలని ఉపాధ్యాయులతో పంచుకుంటూ వారు చేసిన అల్లరిని గుర్తు చేస్తూ ఉపాధ్యాయులు దండించిన విధానాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతమున్న తమ స్థానాలని తెలియజేస్తూ ఘనంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేయడం జరిగినది. ఉపాధ్యాయులను పూలమాల శాలువా ఒ ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల చిన్న పెద్దన్న సార్ విద్యార్థులతో కలిసి చిందులు వేయడం పూర్వ విద్యార్థులకు మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో దాదాపు 90 మంది పూర్వ విద్యార్థులు మరియు వారి ఫ్యామిలీ మెంబర్స్ అలాగే ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది. ఈ ప్రోగ్రాం ఇంత విజయం గా అవ్వడానికి, రాజశేఖర్, రమేష్, హరి, అంజి, రవీంద్ర మరియు శోభారాణి మల్లేశ్వరి తదితరులు సహకారాలు అందించారు



# శాంతి ఆనంద స్కూల్లో యోగా సమ్మర్ క్యాంప్



ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రంలోని శాంతి ఆనంద పాఠశాలలో,రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు ప్రారంభమ య్యాయి. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లా యోగా అసోసియేషన్ సహకారంతో నేషనల్ యోగ కోచ్ అయిన బొగ్గు ప్రభావతి చేత 40



మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ సమ్మర్ యోగ క్యాంపులో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. కావున విద్యార్థులు వేసవి సెలవుల్లో ఆహ్లాదం , క్రీడలతో పాటు యోగాలోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందగలరని నిర్వాహకులు తెలిపారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రకు పోలీసుల గ్రీన్ సిగ్నల్

## శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పీస్ కమిటీ సమావేశం



హిందూపురం,.హిందూపురం లో మే నెల 12వ తేదీ మంగళవారం జరగనున్న హనుమాన్ జయంతి శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో కీలక ఏర్పాట్లు జోరందుకున్నాయి.ఈ నేపథ్యంలో సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద పోలీస్ శాఖ అధికారులు, హిందూ సురక్ష సేవా సమితి నాయకులు, హిందూ కార్యకర్తలతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డీఎస్పీ మహేష్, సీఐ రామాంజనేయులు, సీఐ కరీం పాల్గొని శోభాయాత్ర నిర్వహణపై పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా హిందూ సురక్ష సేవా సమితి నాయకులు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం ఉదయం 10 గంటలకు సూగూరు నుంచి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ, మెయిన్ బజార్ మీదుగా చౌడేశ్వరి కాలనీలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగనుంది. ఈ మహా శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో హిందూ సోదరులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.

# వరసిద్ధి వినాయక స్వామి సేవలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కాణిపాకం

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం లో శ్రీ స్వామివారిని దర్శించుకున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ ) వివేక్ యాదవ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,జిల్లా ఎస్పీ తుషార్ డూడి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం స్వామివారి జ్ఞాపికను అందజేసిన దేవస్థానం ఈ.వో పంచల కిషోర్ ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జెసి గోవిందరావు, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ వాసు, చిత్తూరు డిఎస్పి వెంకటరమణ, సి.ఐ శ్రీధర్ నాయుడు,ఐరాల ఎమ్మార్వో, కాణిపాకం ఎస్.ఐ, తదితరులు పాల్గొన్నారు,

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్ అమలు

పుట్టపర్తి,: కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్ తీసుకు వచ్చిందని సిఐటియు నాయకులు విమర్శించారు. పరిశ్రమలలో, సంస్థలలో లేబర్ కోడ్స్ రూల్స్ నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం పుట్టపర్తిలో లేబర్ కోడ్స్ రూల్స్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను సవరించి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ను పరిశ్రమలలో, సంస్థలలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను పట్టించుకోకుండా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచడం, మహిళలను రాత్రిపూట కూడా పని చేయించుకునేలా చట్టాలు తీసుకురావడం లేబర్ కోడ్స్ లో భాగమే అన్నారు.కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రామకృష్ణ, హరి, బాబ్జాన్, శ్రావణి, చింతకాయల నరేష్, బాల్ల అంజి, సిద్దు, నాగేంద్ర ప్రసాద్, ఓబులేసు, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృతంగా శక్తి టీం అవగాహన కార్యక్రమాలు

పుట్టపర్తి, :జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శక్తి టీం ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో శక్తి యాప్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, బాలికలు వెంటనే సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎలా ఉపయోగ పడుతుందో తెలియ జేశారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్ మోసాలు, బ్యాంకు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాల దుష్పరిణామాలు, పోక్సో చట్టం మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి వివరించి, అనుమానాస్పద పరిస్థితుల్లో వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.అదేవిధంగా అత్యవసర సహాయ నంబర్లు 100/112, మహిళల హెల్ప్‌లైన్ 181, అగ్నిమాపక సేవల కోసం 101, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930, బాలల సహాయ నంబర్ 1098 గురించి ప్రజలకు వివరించారు. కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.గ్రామ ప్రజలు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొని శక్తి టీం సూచనలను శ్రద్ధగా విన్నారు. ప్రజల భద్రత, మహిళల రక్షణ, చిన్నారుల సంక్షేమం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగు తాయని శక్తి టీం సభ్యులు తెలిపారు.



# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ
రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కాం
అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి
జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదుచేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ ...ఈనెల 11వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, మరియు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు సుదూర గ్రామాలు మరియు మండలాల నుండి వస్తున్నందున, ప్రజా భద్రత దృష్ట్యా మరియు వడదెబ్బను నివారించడానికి, సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాల న్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావా లన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించారు.

# పుట్టపర్తిలో నేడు జరగాల్సిన పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు...

## జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి,:శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో సోమవారం (మే 11) నిర్వహించాల్సిన జిల్లా స్థాయి 'ప్రజా గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్' (పీజీఆర్ఎస్–స్పందన) కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

కావున, అర్జీదారులు ఎవరూ కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ కోరారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు, జిల్లా అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న రౌడీ షీటర్ల కౌన్సిలింగ్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి
తీరు మారకపోతే చట్టపరమైన చర్యలు
నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న అనంతపురం జిల్లా పోలీసులు



అనంతపురం, : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిల్లోని రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, అనంతపురము జిల్లా పర్యటన

అనంతపురము : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్ల పై అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) అనంతపురము జిల్లా పర్యటనలో భాగంగా మే11 సోమవారం రాత్రి అనంతపురము పట్టణం చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి దినం 12వ తేది మంగళవారం నాడు ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 1గం.ల వరకు అనంతపురము జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవనము నందు కుల సంఘాలు, పౌర సమాజ సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజల నుండి వినతులు మరియు విజ్ఞాపనలను డెడికేటెడ్ కమిషన్ స్వీకరించ నున్నారని, జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అనంతపురము జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొరారి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా కృషి చేద్దాం

## – మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి

అనంతపురం, :అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నియోజక వర్గాల పునర్విభవన ( డీ లిమిటేషన్ ) సమావేశంలో ప్రతి కార్యకర్త అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం నియోజకవర్గంలో గ్రామస్థాయిలో పంచాయతీ , వార్డ్ ఎన్నికల్లో పోటీ చెయ్యాలనే నాయకులు , కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని పార్టీ కేంద్ర కార్యాలయం , మన అధినేత పవన్ కళ్యాణ్ సూచన విధంగా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పిస్తామని అంతే కాకుండా సాధ్యం అయినంత తొందరగా బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి కమిటీల వరకూ ఏర్పాటు చేస్తామని కావున ప్రతి కార్యకర్త సంసిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి



వర్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి , అహుడ చైర్మన్ ఉమ్మడి అనంతపురం



జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్,రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హిందూపురం పార్లమెంట్ నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళ లకు దిశా నిర్దేశం చేశారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికల పునర్విభవన సమావేశంలో హిందూపురం పార్లమెంట్ నాయకులు , కార్యకర్తలు , నియోజక వర్గాల ఇంచార్జులు పాల్గొన్నారు.

ప్రజా ముద్ర
సోమవారం 11-05-2026

# కడప ప్రజలు సంయమనం పాటించాలి



**కడప,మే 10**కడప నగరంలోని అల్మాస్పేట సర్కిల్ వద్ద శనివారం జరిగిన ఉద్రిక్త సంఘటనల పట్ల ప్రజలు సమయమనం పాటించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ కోరారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత విద్వేషంపై రెచ్చగొడుతున్న మతోన్మాదులు, సాంఘిక వ్యతిరేక శక్తులు అల్లరి మూకల బారి నుండి కడపను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కడప నగర ప్రజలు అందరూ విధిగా సమయం పాటిస్తూ శాంతిని నెలకొల్పాలని కోరారు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇరువర్గాల మధ్య ఘర్షణ, ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. అల్మాస్ పెట్ సర్కిల్ సమస్య ను చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ పరిష్కరించుకోవాలని సూచించారు. మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం దృష్టి సారించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు సమర్థవంతంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్



**శ్రీకాళహస్తి మే 10.**భారత ప్రభుత్వ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఈరోజు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.?ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.కె. వెంకటేశులు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయిప్రసాద్ వీరికి సాదర స్వాగతం పలికారు. వీరికి ప్రత్యేకంగా రాహు కేతు పూజ, అంతరాలయ దర్శనం మరియు వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.?ఈ కార్యక్రమంలో తిరుపతి ఉమ్మడి కలెక్టర్ గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ అధికారి భాను ప్రకాష్ రెడ్డి, తహసీల్దార్ సుబ్రమణ్యం, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ అధికారి మోహన్, సహాయ ప్రజాసంబంధాల అధికారి రవి పాల్గొన్నారు

# ముగిసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ పర్యటన.

### .ఘనంగా వీడ్కోలు.



రేణిగుంట మే 10.భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ఐఏఎస్ దంపతుల రెండు రోజుల పర్యటన ఆదివారంతో ముగిసింది. పర్యటన అనంతరం వారు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమయ్యారు.?ఈ సందర్భంగా విమానాశ్రయంలో వారికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వివేక్ యాదవ్, తిరుపతి జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్.గోవిందరావు మరియు డీఆర్ఓ శ్రీ జి. నరసింహులు ఘనంగా వీడ్కోలు పలికారు. అధికారుల బృందం సి.ఇ.సి దంపతులకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రతిమను జ్ఞాపికగా అందజేసి సత్కరించారు.?గత రెండు రోజులుగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని, జిల్లాలో పర్యటించిన సి.ఇ.సి, పర్యటన ముగించుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు చేపడుతున్నాం

### –అల్లర్లకు కారణమైన భాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

### –జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్

**కడప, మే 10** జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గట్టి భద్రతా, రక్షణా చర్యలను పటిష్టం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. కడప నగరంలోని అల్మాస్ పేట సర్కిల్లో శనివారం ఉదయం చోటు చేసుకున్న అల్లర్ల నేపథ్యంలో రాత్రి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్, జెసి డా. నిధి మీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆకొంతమంది అసాంఘిక దుష్టశక్తుల ప్రభావం వల్లనే సల్మాన్ పేటలో అల్లర్లు చోటు చేసుకున్నాయని, మత సామరస్యానికి ప్రతీక అయిన కడప నగరాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం యాదృచ్ఛికంగా జరిగినవి అన్నారు. ప్రజలను వెంటనే ప్రభావితం చేసే సోషల్ మీడియా ద్వారా కొంత అవాస్తవ ప్రచారం ప్రజల్లోకి వెళుతోందని వాస్తవాలను అందించేలా సామాజిక మాధ్యమాలు ఉండాలని తెలిపారు. ప్రజలను భయగోలిపేలా, రెచ్చగొట్టేలా వుండకూడదన్నారు. సోషల్ మీడియాపై కూడా పూర్తిస్థాయి నిఘా ఉంచుతామని చెప్పారు. చిన్నపాటి సున్నితమైన అంశాలు మత పరమైన మనోభావలను దెబ్బతీసేలా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం కడప నగర శాంతికి ఒక కళంకం లాంటిది అన్నారు. సంఘటన సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి గట్టి భద్రతా చర్యలను చేపట్టిందని తెలిపారు. అల్లర్లను అణచి వేసే ప్రయత్నంలో రక్షణా దళ సిబ్బంది కూడా కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విగాదం కలగంచకుండా ప్రశాంత వాతావరణాన్ని జిల్లా యంత్రాంగం కల్పిస్తుందని వారు తెలియజేశారు.





# పవనన్న ఆశయ సాధన కోసం సైనికుల కృషి చేద్దాం

### హస్తకళల చైర్మన్ డాక్టర్ పసుపురెడ్డి హరిప్రసాద్

**రేణిగుంట మే 10.** పవనన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కృషి చేద్దామని హస్త కళల చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ యువ నాయకుడు దండి నరేంద్ర ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన సైనికులు తిరుపతి నగరంలోని జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు శ్రీ కాళహస్తి బోర్డు మెంబెర్ దండి రాఘవయ్య శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం చరిత్రలో ఎన్నడు లేని విధంగా జన సైనికులు ఉప్పొంగిన కెరటాల వలె ఐకమత్యం క్రమశిక్షణతో రావడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని దండి నరేంద్రకు సూచనలు చేశారు. జనసేన పార్టీలోకి ముఖ్యంగా యువతతో బలోపేతం చేయాలని సూచించారు. పవనన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ యువ నాయకుడు దండి నరేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామీణ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో జనసేన సభ్యత్వం చేసామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలాధ్యక్షులు, శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఆలయ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, లక్ష్మణ్, నవీన్ శ్రీను, తిరుమల, చంద్ర, ధన, చందు, రేణిగుంట మండలాధ్యక్షులు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, ఐటి కో–ఆర్డినేటర్ దీన్ దయాల్, సీనియర్ నాయకులు త్యాగరాజు, తాజా మాజీ వార్డ్ మెంబర్ మహబూబ్ బాషా, తోట ముఖేష్, తండ్లం లోకేష్, చెందిలి గోవర్ధన్, ఆకుల తిలక్, ఏర్పేడు మండల నాయకులు చంద్ర, వరదరాజ్, జయరాం, జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ముంగిటకే పాలన

### నెల్లూరులో మంత్రి నారాయణ వినూత్న ఒరవడి

**నెల్లూరు, మే 10**:నెల్లూరు నగర అభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, 45వ డివిజన్ రామ్మూర్తి నగర్‌లో వెల్ఫేర్ ఫెడరేషన్ కమిటీ సభ్యులతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కీలక సమావేశం నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల్లో పౌర సేవలను విప్లవాత్మకంగా మార్చడమే లక్ష్యంగా, నెల్లూరు సిటీలోని 20 అసోసియేషన్లు రూరల్ పరిధిలోని 26 అసోసియేషన్లతో కలిసి మొత్తం 46 వెల్ఫేర్ అసోసియేషన్లను అభివృద్ధిలో భాగస్వాములను చేశారు. రాజకీయాలకు అతీతంగా సేవా దృక్పథంతో పనిచేసే ఈ సంఘాలకు పురమిత్ర యాప్ ద్వారా ప్రత్యేక లాగిన్ ఐడిలు కేటాయించి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు,వీధి దీపాల వంటి సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే వెసులుబాటు కల్పించారు.?ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రతి నెలా స్వయంగా ఈ 20 వార్డుల ప్రతినిధులతో వారి నివాస ప్రాంతాల్లోనే సమావేశమై పురోగతిని సమీక్షిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా కమిషనర్, అడిషనల్ కమిషనర్లతో పాటు వాటర్ వర్క్స్, రోడ్లు, గ్రీన్ కార్పొరేషన్,టాక్స్ విభాగాల అధికారులందరినీ నిరంతరం అందుబాటులో ఉంచుతామన్నారు .ముఖ్యంగా పార్కుల నిర్వహణ, మొక్కల పెంపకాన్ని అసోసియేషన్లే స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసారు. ప్రజల భాగస్వామ్యంతో ఆదర్శవంతమైన సుందరమైన నెల్లూరు నగరాన్ని నిర్మిస్తామన్నారు. అంతకు ముందు ఆయన రామ్మూర్తి నగర్ లో ఎన్టీఆర్ సుజల మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. స్థానిక మహిళలకు రెండు రూపాయలకే 20 లీటర్ల నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షులు మామిడాల మధు,డివిజన్ నాయకులకు సుజన్,యశ్వంత్,డాక్టర్ పోకల రవి,అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల రుణం తీర్చుకుంటా: మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు, మే 10**:నెల్లూరు సిటీని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామత్యులు పొంగూరు నారాయణ పేర్కొన్నారు. వేంకటేశ్వర పురంలో 40 లక్షలతో ఈ–ఆటో ఛార్జింగ్ స్టేషన్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన మంత్రి నగరానికి వచ్చిన 200 ఈ–ఆటోలను ఈ నెలాఖరుకల్లా ప్రారంభిస్తామని తెలిపారు. 1.40 కోట్లతో రేబాల వారి వీధిలో నిర్మిస్తున్న పార్కును , ఏసీ ఫంక్షన్ హాల్, అత్యాధునిక జిమ్ పనులను పర్యవేక్షించారు. ఎన్నికల సమయంలో ఒక బాలుడికి ఇచ్చిన మాట మేరకు ఈ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి తెలిపారు. మహానాడుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తప్పు పట్టారు. మహానాడు నిర్వహణ పూర్తిగా తమ పార్టీ అంతర్గత విషయమని, నెల్లూరులో ఇప్పటివరకు నిర్వహించని కారణంగానే తమ అభ్యర్థన మేరకు ఈ ఏడాది ఇక్కడ నిర్వహిస్తున్నారని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ నేత్రజ్యోతి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు , మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ షఫియ,టిడిపి ముఖ్య నేతలు ముజీర్,జహీర్, షాహీద్,జమీర్,తిరుమల నాయుడు,బీసీ బాబు,తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed And Published Owned By K. Naresh Kumar, Flat No: 309/2, Krishna Plaza, Khairatabad, Hyderabad-50004. TELANGANA STATE, Website: www. prajamudra.Com, Email:mudranewstelugu@gmail.com, cell: 9573800809